# దిబ్బు దీపావళి

'దిబ్బు దిబ్బు దీపావళి, మళ్ళీ వచ్చే నాగుల చవితి.' ఇది చిన్నప్పుడు దీపావళి పండగ వచ్చినప్పుడు, అమ్మమ్మ కట్టి ఇచ్చిన గులకచన్నుల పొట్లాన్ని త్రిప్పుతూ, అది ఏకధారగా అగ్నిచక్రం లాగా చుట్టూతిరిగేదాకా తిరుగుతూ, పాడుతూ వుండేవాళ్ళం. ఇది ఇరవయ్యో, ఇరవై రెండో సంవత్సరాల క్రిందటి మాట. ఆతర్వాత పల్లెటూళ్ళకు దూరమై, బస్తీలు పట్టాం. అక్కడ పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, నేల టపాకాయలు, తాటాకు టపాకాయలు, జిల్లీలు, తోటాలు ఇవ్వి వచ్చాయి. ఇవి పల్లెలకు వస్తాయి. కాని బస్తీలకు దిబ్బుడుపొట్లాలు రావు. వాటిని అమ్మమ్మలు చేస్తారు. ఇప్పుడు అమ్మమ్మలుగూడా కాఫీలు పుచ్చుకుంటున్నారు. ఇప్పుడు పల్లెల్లో గూడా దిబ్బుడు పొట్లాలు కన్పించవు. దిబ్బు లేదు. దీపావళి లేదు. మళ్ళీ

## జి. సాంబశివరావు

నాగులచవితి రావడమూ లేదు. ఎందు చేత? ఇప్పుడు బస్తీల్లో రోజూ దీపావళే. ఇక పల్లెలంటారా? బస్తీలవాళ్ళకు అవి గబ్బిలాయలు. అందువల్ల ఇక్కడ చీకటిని అక్కడకు పట్టిస్తున్నారు.

*      *      *

పూర్వం నరకాసురుడనే రాక్షసుడు అసలు లోకానికే చీకటి పట్టించాడు. లోకమే గబ్బిలాయి అనుకున్నాడు వాడు, పాపం, బస్తీ అంతా తనలోనే కరడు కట్టినట్లు. పదివేలమంది కన్యల జీవితాన్ని చీకటి చేసేద్దామనుకున్నాడు. పదహారు వేల కొంపలు కూలుద్దామనుకున్నాడు. ఇంకా చాలాచేశాడుగాని కృష్ణమూర్తికి వాటికన్నా, ఈ పదహారు వేలమందే మనస్సుకు తగిలారు. కృష్ణుడు నల్లటివాడే అయినా, ఆయనకు అమావాస్య అంటే గిట్టదు. అది తనకన్నా నలుపేమో! లోకానికి నరకుడు తెచ్చిన నలుపు అంతకన్నా చిక్కనిదేమో! ఆయనకు కోపంవచ్చింది. కోపంవచ్చి అమావాస్యనాడు లోకంలో దీపాలు వెలిగించి దోషాన్ని కడిగివేద్దామనుకున్నాడు. సత్యభామమ్మవారిని పిలిచి, "ఏమండీ! రాణిగారు! మీరేమంటారు" అని అడిగారు. ఆమె నరకుణ్ణి చతుర్దశినాడు చంపండి. అమావాస్యనాడు దీపాలు వెలుగుతాయంది. ముక్కుతిమ్మన్నగారు ఒక్క పద్యంలో ఒకటిన్నర బంతులుమాత్రం ఉపయోగించి, ఎవ్వరూ చెప్పలేనంత గంభీరంగా "హరి

---

రామ – సీతా రామ." అని పాడుతూ శ్రీరామునకు నమస్కరించి, వెళ్ళిపోయాడు తపస్సుకై ఉదయాద్రి శిఖరానికి.

హనుమంతుడు దృష్టికి గోచరించినంతవరకు అర్జునుడు చూచి పిదప శ్రీరాముని వంక చూశాడు. కాని, అక్కడ రాముడూ లేడు భీముడు లేడు. శ్రీకృష్ణుడు సిద్ధమయ్యాడు. ఆ మర్మాన్ని అర్జునుడు గ్రహించి, "బావా! ఎంత నాటకమాడావయ్యా? సరీగా సమయాని కొచ్చావు. లేకపోతే అగ్నికాహుతై పోదునుసుమా. సర్వాంతర్యామివి. నీకు తెలియని పనులు గలవా?" అన్నాడు.

"చాలుగాని ఇకముందెప్పుడు ఇటువంటి పందాలు వేయకు. హనుమంతుడు సామాన్యుడనుకొన్నావా? సమయానికి రాకపోతే ముందు జరుగబోయే మహాభారత యుద్ధభారమంతా ఎవరికి వదలిపెడదామనుకున్నావ్?" అన్నాడు కృష్ణుడు. ★


## శుభాకాంక్షలు:

యుగయుగాల మన సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నము 'దీపావళి'. రాజ్యము, ప్రజలకు ఒకవంక సుహృద్భావము – మరొకవంక వ్యష్టిగా, సమష్టిగా జాతికి క్షేమ, భద్రతలు ఈ దీపావళీ శుభదినం దేశములో ఇమిడి యున్నది.


ఆశానందాలనిలయమైన యీ పవిత్రనమయాన జాతీయ నిర్మాణానికి జరిగే ప్రతి యత్నానికి చేయూత నివ్వడమే 'హిందుస్తాన్' పరమవాంఛ.

### హిందుస్థాన్ కోఆపరేటివ్ ఇన్సూరెన్స్ సొసైటీ లిమిటెడ్,

హిందుస్థాన్ బిల్డింగ్స్, కలకత్తా 13.

బెసెంట్ రోడ్డు,
గవర్నర్ పేట
విజయవాడ 2.

ఐ. కె. రాయ్, బి. ఏ.
బ్రాంచి మేనేజర్.



“తప్పుకో తప్పుకో
బుస్సు మంటుంది!”

# డిబ్బూ డిబ్బూ దీపావళి....

నరకాసురుం గెలిచి, అద్దమ జేంద్రుని ఇంట నున్న అద్భుతల కొలంబువారి” ఇంకా ఏమేమో పదబంధాలు ఉపయోగించి “కృష్ణుడు ద్వారకానగరం చేరుకున్నా” డనే వారు. దీపావళిసంగతి వ్రాయలేదు. దాన్ని కృష్ణమూర్తి లోకంమీద వ్రాశే వారు. ద్వాపరంలో వ్రాశారు. ఇప్పుడు కలిలో ఎందుకని తిమ్మన్నగారు వ్రాయలేదు. ఎందుచేతనంటే అది ద్వాపరంనుంచీ అట్లా వుంటూనే వుంది.

ఇప్పుడిప్పుడు “కలికాలజదోషకుహారసంహారితల్ల నల్లబడుతోంది. ఎప్పుడో, ఏఉదయంచేతనో పెట్ల రేగుతుంది.

* * *

ఇంతకీ దీపావళిఅంటే ఏమిటి? శబ్దాలను విడదీసి, అర్థాల్ని తెగదీస్తే, దీప అంటే దీపములయొక్క, ఆవళి అంటే సమూహము, వరుస, అంటూ ఈరకంగా అర్థం వొస్తుంది. ఈ దీపాలు ఇప్పుడు ఎలక్ట్రిక్ దీపాలు కావచ్చు; లేకపోతే ఫ్లోరసెంట్ దీపాలు కావచ్చు; ఇంకా ఏమున్నా కావచ్చు. దేవుడిగుళ్లల్లో దీపారాధనకే ఎలక్ట్రిక్ బల్బులు చేస్తుంటే, దీపావళిని దేంతో చెయ్యరాదు? దేంతోనన్నా చెయ్యవచ్చు. కాని ఇది కొత్త దీపావళి. ఆశ్వయుజమాసంలో అమావాస్య నాడువచ్చే దీపావళి కాదు. ఈ దీపావళి నరకుడు చతుర్దశినాడు చావగా, అమావాస్య నాడు వస్తుంది. చతుర్దశినాడు తెల్లవారు ఝామున తలంట్లు పోసుకునే ముందు, తాటాకు టపాకాయలు కాలిస్తే ఇప్పుడు నరకుడు చస్తున్నాడు. అమావాస్యనాడు ప్రవ్యోక్తులు పిల్లల్ని కూచోపెట్టి కాల్చితే దీపావళి వచ్చేస్తోంది. తేలిగ్గా వచ్చేస్తోంది.

* * *

పూర్వం ఇట్లా వచ్చేదికాదు. నిజానికి ఇప్పుడు అట్లా రావడం లేదనుకోండి. అయితే అప్పటికీ, ఇప్పటికీ ఒక తేడా వుంది. పూర్వం ప్రవ్యోక్తులు కొనలేని వాళ్లకు సులకదళ్లో దిబ్బుసుపోట్లాలన్నా వుండేవి. ఇప్పుడు కుబ్జవాళ్లి ఏదుపుముఖాలు తప్ప ఏమీ వుండటం లేదు. డబ్బు వున్నవాళ్ళపని అప్పుడు హుషారే; ఇప్పుడు హుషారే! పండగరూపం మారినట్లే డబ్బుగూడా మారుతుంది. కాని పిల్లల మనస్సులు మారవు. అందరి పిల్లలకు ప్రవ్యోక్తులు కావాలి; అగ్గిపెట్టెలు కావాలి. కాకరతీగలు కావాలి. తప్పకంటులు కావాలి. టపాకాయలు కావాలి, తాటాకువి; నేలను కొట్టేవి; విశింద్రీలు కావాలి. తోటాలు కావాలి గాని, అవి పెద్దవాళ్ళకు కావాలి.

* * *

పూర్వం దీపావళినాడు దీపాలు వెలిగించడానికి రాగిడిమట్టి తెచ్చి, సురిగెలు చేసి, వాకిట్లో అరుగుల పొడుగునా గోడల్లో గూళ్లల్లో పెట్టేవాళ్లు. ఈమట్టి రాగిడి మట్టిఅయితేనే సురిగెలు కుదురుతాయి. గరువుభూముల్లో పొలాలనుంచి ఈ మట్టిని పిల్లలు పోయి తెచ్చేవాళ్ళు. ఆడవాళ్ళు పెద్దవాళ్లు సురిగెలు చేస్తుంటే, పిల్లలు గూడా నేర్చుకునేవారు. వీటిల్లోకి కావలసిన వత్తుల పని అమ్మమ్మలది, బామ్మలది; ఇంటబట్టిన పనస ఆడపడుచులది. వాళ్లు బాగా చేస్తారు. అందుకు అమ్మమ్మలకు, బామ్మలకు ధమిడిపత్తి అయితేనేగాని పనికి వచ్చేది కాదు. పిల్లలకు ఏది ధమిడిపత్తి చెట్టో, ఏదికాదో తెలిసేది. అసలు దొడ్లో ఒక ప్రత్తిచెట్టు వుండేది. ఇప్పుడు ఈ రద్దీ ఏమీ లేదు. అంతా తేలిక అయిపోయింది. కుమ్మరివాడికి గూడా పని తగ్గేఅంత తేలిక

అయిపోయింది. పూర్వం కొన్ని ఇళ్ళల్లో ప్రమిదలు కూడా పెట్టేవాళ్ళు. నెల రోజులకు పండగ వస్తుందనగా ప్రతి వూరా ఈ ప్రమిదలు అమ్మకానికి వచ్చేవి. దుత్తలు పెట్టి అమ్మేవాళ్లు. ఇప్పుడు గూడా ఈ పద్ధతి వుంది గాని, కొవ్వువత్తులు గూడా దీపావళిలో పాల్గొంటున్నాయి. ఇది తేలిక పని. రాగిడి మట్టి అక్కరలేదు; కుమ్మరివాడు అక్కరలేదు; క్రొవ్వువత్తులు చాలు; ఇంకా కొంచెం సొగసు చెయ్యాలంటే ఎలక్ట్రిక్ బల్బులే ఉపయోగపడుతున్నాయి. ఇట్లు కొంత మార్పు వచ్చినా, దీపావళి మామూలుగా సాగిపోతోంది.

* * *

ఈ పూర్వానికి పూర్వం ఇది ఎట్లు చేసేవారో తెలియదు. కావ్యాలు తిరగవేసినా వాటిల్లో ఈ పండగవర్ణనలు అట్టే కన్పించవు. ఇక శాసనాల్లో ఏమున్నా వున్నదేమో అది మన చరిత్ర డిటెక్టివులకు తెలియాలి. ఇంతవరకు ఈ పండగను గురించి వీరి వ్రాతల్లో అంత అలజడి కన్పించడం లేదు కాబట్టి లేదనే మనం అనుకోవాలి. వుంటేనా, ఈపాటికి దాన్ని గూర్చి ప్రత్యేక సంచికలు చాలా వేసివుండేవాళ్లే. అవి గూడా కన్పించవు గాబట్టి ఈ పండగ అతిపూర్వపు ప్రపత్తి ఏమిటో చెప్పడం కష్టం. అసలు ఈ పూర్వాన్ని గూర్చి తాపత్రయం ఎందుకు? అనవసరం. భగవద్గీతల్లో కృష్ణభగవానులు అన్నారు: నువ్వు పుట్టకముందు ఏమిటో నీకు తెలియదు. చచ్చినతర్వాత ఏమిటో అంటే అదీ తెలియదు. అందువల్ల ఆ తాపత్రయం ఎందుకు. ఇప్పుడు ఏమిటో ఆలోచించు అని. ఆ సలహా అర్జునుడికి నచ్చింది. మనకు నచ్చక తప్పదు. అభ్యుదయవాదులకు ఇది నచ్చకపోవచ్చు. వాళ్లకు అప్పుడు అక్కర్లేదు - ఇప్పుడు అక్కర్లేదు; ఎప్పుడో కావాలి.

* * *

దీపావళి పండగకి ఇవన్నీ ఎందుకు; అది ఒకరోజున వస్తుంది. మర్నాటికి పోతుంది. మళ్ళీ సంవత్సరందాకా రాదు; ఆ వచ్చినప్పుడు ఆలోచించుకోవచ్చు. ఇప్పుడు ఇప్పటిసంగతి ఆలోచించాలి. ఎట్లా ఆలోచించేది; ఒక రకంగా వుంటేనా! ఇందులో తండ్రుల ఆలోచన ఒకటి; తల్లుల ఆలోచన ఒకటి; పిల్లల ఆలోచన ఒకటి; పీచుల ఆలోచన ఒకటి; పీచుల ఆలోచనంటే ప్రక్క ఇళ్లి వాళ్ళ ఆలోచన. ఆ ఆలోచనవుందే, అది మన ఇంట్లో ఆలోచనలకు పీచులాగా పని చేస్తుంది. వాళ్లి ఇంట్లో, ఆటంబాంబులు తెచ్చారనుకోండి, మన ఇంట్లో తీసుకురాక పోతే, ఇక ఇంటిల్లపాది కృష్ణశాస్త్రి కావ్యాలను పాడుకోవలసి వస్తుంది. అందువల్ల ఈ ఆలోచనల స్వరూపాన్ని విడమరచి తెలుసుకుని మరీ దీపావళి ప్రణాళికను రచించుకోవాలి. పండగ నెల చివర వచ్చిందని జీతగాడు, తండ్రి, కసురుకుంటే లాభం ఏమి వుంటుంది. ఇంట్లో ఏదో కొత్తరకం పిండివంట పుస్తకాల్లో చదివి ఆవిడగారు చేస్తానంటే కాదనడం ఎట్లా? పిల్లవాళ్ళు మాకు బుష్ కోట్లు, అమెరికన్ జంపర్లే కావాలి గాని ఇంకోటి అక్కరలేదంటే, వాడిని తన్ని లాభం ఏమిటి? మద్రాసులో వుండే తెలుగు జీతగాళ్లకు ఇంకో కష్టం గూడా వుంది. అరవవాడు ఎంత జీతం సంపాయిస్తున్నా, ఈ దీపావళినాడు భార్యకు ఏదో ఒక రకం పట్టుచీర కొని తీరుతాడు. ఏదో ఒక రకమేమిటి లెండి. జరీపేటు పట్టుచీర కొంటాడు. ఎట్లా కొంటాడో, వాడికి తెలవాలి; ఆ భగవంతుడికి తెలియాలి. తెలుగు జీతగాడు గింజుకున్నా, ఆ రోజుకు టపాకాయలు కొనడానికి గూడా రాగిదమ్మిడీ ఎక్కడ వున్నదా అని వెతకడానికి బయలుదేరుతాడు. ఇక చీర ఎక్కడ కొంటాడు. అందుచేత ఆవిడ రుస్సుమనడం, ఈయన బుస్సు మనడం. ఇట్లా ఇది సమితికి వెళ్ళవలసినసమస్యగా తయారైవూరుకుంటుంది. అక్కడికి వెళ్ళిందంటే, వాళ్ళు ఏదో ఆర్మిస్టీస్ కుదిర్చి కొరియాలాగా, అరబ్-ఇజ్రాయల్ వ్యవహారంలాగా ఏళ్ళకు ఏళ్లు సాగదీసేస్తూ వుంటారు. ఇంట్లో నిర్బంధ శాంతి ఏర్పడిపోతుంది.

* * *

భార్యాభర్తల మధ్య వ్యవహారాన్నయితే, ఇట్లు తేల్చుకోవచ్చేమో గాని, మామ, అల్లుళ్ల వ్యవహారం ఇట్లా తేలేది కాదు. అది వట్టి "కోల్డువారు." ప్రతి పండక్కి ఇది రాదు గాని, ఏదో ఒక పండక్కి వచ్చి, జీవితాంతం సాగినపట్లుగూడా వున్నాయి. ఇప్పటి దీపావళి పండుగలకయితే, ఈ తగాదాలు అట్టే వస్తూన్నట్లు కన్పించవు. ఎందుచేతనంటే ఈకాలపు అల్లుళ్ళు వట్టి విష్ణుచక్రాల అల్లుళ్ళు. పిచ్చికల అల్లుళ్ళు. వీటినిగూడా వీళ్లు కాల్చరు. దేవేరులు కాలుస్తుంటే చూస్తూ ఆనందిస్తూవుంటారు. అసలు కాల్చరని కాదు, ఏదో సిగరెట్టు కాలుస్తూవుంటారు. పూర్వం ఇట్లా కాదు. అల్లుణ్ణి పండక్కి పిలిస్తే, మామలు తోటాలు, ధరణాలు, టంకాలు, శేర్లు తెచ్చేవాళ్ళు అల్లుడికి ఇదో పరీక్ష: మామకు అదో మర్యాద: దేవేరులకు రెండూ ఒక ఆనందం, ఇట్లా సాగేది. ఇప్పుడు ఇది తగ్గినా 'కోల్డు' యుద్ధాలు, బట్టల అలకలు, తిండి తగాదాలు, భార్యలను పంపకపోవటాలు ఇవన్నీ అప్పుడూ, ఇప్పుడూ ఒకటే. పోతే మామకు కొంచెం డబ్బు రాహిత్యం అవుతోంది. ఇప్పుడు తోటాలు రావడం లేదు కాబట్టి, అల్లుళ్ళకు బాధ తప్పుతోంది. మద్రాసులో సిసింద్రీలు గూడా వుండవు. అందువల్ల ఏ భయమూ లేదు.

* * *

అసలు ఈ దీపావళి పండగలకు పూర్వం వచ్చే సరుక్కి ఇప్పుడు వచ్చే సరుక్కి భేదం కన్పిస్తోంది. పూర్వం సరుకు ఇంట్లో మస్తుగా ముప్పూట్లా భోజనం చేసి వాడేలాగా వుండేది వచ్చేది. ఇప్పుడు హోటలు భోజనం చేసేవాడిముఖంలాగా వుంటోంది. వాడికి, వీడికి వేషంలో భేదం వున్నట్లే, ఇప్పుడు వచ్చే సరుక్కి వేషాలూ ఎక్కువైనాయి; పేర్లూ మారిపోయినాయి. ఇప్పుడు చాలావాటికి ఇంగ్లీషు పేర్లు: తెలుగు పేర్లయితే వాటికి కూడా నామోషీ అయినట్లు; ఆటంబాంబులు, ఫ్లైయింగు సాసర్లు, ఫ్లవర్ స్టిక్కులు, టాంటాంలు, ఇట్లా వుంటున్నాయి ఇప్పటి సరుకులు; ఇప్పటి పేర్లు; రోళ్లూ రోకళ్లూ, టపాసుమందు, ఇవన్నీ ఇప్పుడు అనవసరం; పిస్తోళ్ళు కావాలి. మా చిన్నప్పుడు వేళాకోళాలని వుండేవి. ఇప్పుడు అసలు అంతర్థానం అయిపోయినాయి. నేల టపాకాయలు వున్నాయి చూచారా, అవి పూర్వం మహామజాగా వుండేవి; మ్రోగేవి; ఇవి ఇప్పుడు బద్దచివర బొడిపిపిలై, దెబ్బలు తింటున్నాయి. ఇదంతా చూస్తే "గ్రహాంసులా" దీపావళి పట్టిందనిపిస్తుంది. కొత్తది వచ్చి పాద్దాన్ని కడిగేస్తుందట; ఈ కొత్త మరి ఇట్లా పేరు కొత్తగా, ఊరు దిబ్బగా వుంది.

* * *


ఈ పండగల్లో చిన్నపిల్లల మనస్తత్వాన్ని పెద్దవాళ్ళు పరికించరు గాని, పరికిస్తే ఎంతన్నా జ్ఞానం అబ్బుతుంది. పువ్వొత్తులకోసం, ఇంకా ఇతరమైన బాణాసంచాకోసం వాళ్ళుపడే తహతహ, అవ్వి వాళ్ళ నాన్న తెస్తే పొందే ఆనందం, ప్రక్క వాళ్ళ ఇళ్ళల్లో తెచ్చిన సామానుకన్నా కొత్త సామాన్లు తెస్తే, చూపించే గర్వం, అవి కాల్చినప్పుడు ఏదో రామాయణం అంత మహాకార్యాన్ని సాధించినట్లు చూపించే దర్జా, కొత్తబట్టలకోసం చేసే మారాము, అడుకు నేటప్పుడు తొలకరించే గొప్పతనం, ఇవన్నీ చూస్తూ పట్టనట్లు

# దిబ్బూ దిబ్బూ దీపావళీ...

పూరుకోవలసిన విషయాలు కావు. చూసి, విడమరచి, పెద్దవాళ్ళ జ్ఞానాన్ని సంపాయించుకోవలసినవి. ముఖ్యంగా దుర దృష్టులు వుంటారే వాళ్లనుచూచి నేర్చుకోవలసింది చాలా వుంటుంది. పువ్వొత్తులు ఇంట్లో ఇంకా తీసుకురాకపోతే, పువ్వొత్తుల కొట్లచుట్టూ తిరగడం, ప్రక్కవాళ్లు తెచ్చుకుంటే, వాళ్ళ పిల్లలకు నేర్పుతున్నట్టు అభినయించి, పండగ ఆనందాన్ని పొందడం, తల్లిదండ్రులు అది కూడదని కేకలు వేస్తే, బిక్కముఖం వేసినా, మొక్కవోని ఉల్లాసంతో ఇంకోళ్లు కాలుస్తుంటే చూస్తూ నుంచోడం, నాన్న తెస్తాడు, తెస్తాడు అని, రాత్రి ప్రొద్దుపోయేదాకా కూర్చుని, ఆ నాన్న ఎక్కడో ఒక రూపాయి బాకీచేసి తీసుకురాగా, అవి లేవు, ఇవి లేవు అని మారాము చేసి, తండ్రికి ఉగ్రం తెప్పించి, తల్లిని గణాచారినిచేసి, తన్నులు తిని, తాను చివరికి దేవుడై తృప్తిని పొందడం, ఇవి అల్పమైన సంగతులు కావు. వీటినీ పెద్దవాళ్లు పట్టించుకోరు. ఇక ఈ కాల్చడంలో పిల్లల కేదో అపాయం కల్గుతుందని భయం, తాటాకు టపాకాయ గూడా కాల్చలేడని, వాడి చేతిలో అది పెట్టి, తామే దాన్ని పుచ్చుకొని కాల్పించడం, పువ్వొత్తి పిత్తుతుందని దాని పృష్ఠంలో గరిటెకాడలు గుచ్చడం, సిసింద్రీ ఎందుకులే, అగ్గిపుల్ల కాల్చు అని గొప్పతనాలు చూపడం, ఇటువంటి అజ్ఞాన ప్రసులకు మాత్రం దబ్బున ముందుకు వస్తారు. పిల్లవాడిమీద భారీగా నుంచుని, అదే తమ పెద్దతనానికి చిహ్నమన్నట్లు నాటకం వేస్తారు. వీళ్లను చూస్తే ఆ పిల్లలకు నరకాసురుడు దిగివచ్చి నుంచున్నట్లు వుంటుంది. ఆ కృష్ణుడు వీళ్ళను మాయంచేసినా బాగుండునని, ఆ కథ తెలిసిన కుఱ్ఱవాళ్ళు అనుకున్నా తప్పులేదు. అందుకే, ఇంగ్లీషుచదువులువచ్చి, పెద్ద బుద్ధులు పెంచి, ఆ కథలనే రూపుమాయించాయి. ఇంగ్లీషువాళ్ళు వాళ్ళ గొప్పతనం జాబితాలో దీన్నిగూడా ఒక పద్దుగా వ్రాసుకోవచ్చు. అప్పుడు మన పెద్దలు దాన్ని చదివి "ఓహో" అట్లాగా అని ఆనందించనూవచ్చు.

* * *

ఇంగ్లీషువాళ్లు వచ్చింతర్వాత ఈ పండక్కే కాదు అన్ని పండగలకూ రూపు బాగా మాసిపోయింది. అన్ని సూపరిస్టిషన్ లైపోయినాయి. అది అంతా వేళాకోళం క్రింద మారింది. కాని ఖర్మంకాలినట్లు పండగలుమాత్రం వస్తున్నాయి; పోతున్నాయి. మనకు వాటివల్ల డబ్బు ఖర్చవుతోందనే భయం తప్ప, ఆనందం కల్గడం లేదు. ఆ పండగలు పండగలుగా అర్థం అయితే, మనిషికిగూడా పండగగా వుంటుంది. నూత్న వస్త్రధారణం, గృహాలంకరణం, పిండివంటలతో భోజనం, బంధువులతో స్నేహితులతో ఉల్లాస సల్లాపం ఇవ్వన్నీ శాసనాలు చేస్తే జరిగే పనులు కాదు. ఎవరు కనిపెట్టారోగాని, ఈ పండగలు, వాళ్లు వీటిమూలంగా ఈ వ్యవహారాన్నంతనూ సాధించడానికి ప్రయత్నించారు. సఫలు లయినారనే వీటి చరిత్రను పరికిస్తే తెలుస్తుంది. లేనివాడుగూడా ఆరోజున నూతన వస్త్రధారణంకోసం తాపత్రయం పడతాడు. ఇంకోరకంగా చూస్తే ఈ పండగలు పరిశ్రమలకు ఇచ్చినంత ఉద్దీపనాన్ని, విదేశాలనుంచి వడ్డీ ఇచ్చి తెమ్ముకుటున్న సహాయాలుగూడా ఇవ్వలేవు. ఈ దీపావళినే తీసుకొనిచూద్దాం; ఈ రోజున పువ్వొత్తులు అవ్వీ కొనాలి; కొత్త బట్టలు కట్టుకోవాలి; ప్రమిదలు కొని దీపాలు పెట్టాలి. బ్రాహ్మలకైతే తర్పణలు అవ్వీ అంటూ కొంత కామాటంగూడావుంటుంది. ఇవిగాక ఈ కాల్చే సామానుల్లో అనేక రకాల సామానులు. కొన్ని అందరు చేయగల్గినవి; కొన్ని విపులనైపుణ్యాన్ని ఆకాంక్షించేవి; దేశం అంతకు సప్లయి చెయ్యాలంటే సంవత్సరం పొడుగునా పనే; మరి ఇందులో ఈ సామాను అమ్మే, పది, పదిహేను రోజుల్లోను సంవత్సర గ్రాసాన్ని సంపాయించేవాళ్ళు ఎంతమంది? ఇట్లా ప్రతి ఒక్క రోజూనా జరగమంటే జరుగుతుందా? పండగల్లోనే జరుగుతుంది. ఇట్లా అన్ని పండగలను గురించి ఆలోచించండి; ఒకొక్క పండగకు ఒకొక్క విధమైన కార్యక్రమం; ఒకొక్క పండగకు ఒకొక్క విధమైన పద్ధతి; జీవితంకోరే వైవిధ్యాన్ని, ఆ వైవిధ్యం ఇచ్చే ఆనందాన్ని ఈ పండగల్లో పన్నారనిపిస్తుంది. ఇంకో విచిత్రం ఏమిటంటే, ఈ మన పండగలన్నీ, దేశంలో దొరికే సరుకులతో నడిచిపోయే పండగలు; ధని, నిర్ధని, అందరికి అంతలో, అంత అందుబాటులోవుండే పండగలు; దేశి సరుకులకు, దేశిపరిశ్రమలకు ఉద్దీపనాన్ని ఇచ్చే పండగలు; ఈ పండగలకు అవసరమైన వస్తువులను తయారుచేయడంతోనే కొన్ని లక్షల కుటుంబాలు ఒకళ్లమీద ఆధారపడకుండా హాయిగా జీవించవచ్చు; అమ్ముతూ మరికొన్ని కుటుంబాలు జీవించవచ్చు. మరి ఇది ఒక రకమా! ఒక విధమా! ఆడవాళ్ళ పండగలు, నోములు, అవి వేరు; పిల్లల పండగలు, పద్యాలు అవి వేరు; పెద్దల పండగలు ఘసందులు అవి వేరు; ఈ అన్నింటికి సమానధర్మంగా కొత్త బట్టలు, పిండివంటలు; జీవితంలో ఆనందాన్ని ఆకాశంలో నక్షత్రాల్లాగా చిమ్మి వదిలినట్లు కన్పిస్తుంది. ఇదంతా సూపరిస్టిషన్ అనే వాడికి అదే పండగ; మన అందరికి ఇది పండగ. దిబ్బూ దిబ్బూ దీపావళీ, మళ్ళీ వచ్చే నాగుల చవితీ. ★




## దాంపత్య రహస్యములు"

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథం (ఫోటోలతో) 254 పుటల పుస్తకం. వెల రూ. 2/-పోస్టు ఖర్చులు ప్రత్యేకం.
D. S. మిత్రా & కో. 26 బీటు, మద్రాసు-1